నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**స్మార్ట్ మిషన్**

SCOT (స్పేస్ కెమెరా ఫర్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్) మిషన్‌ను భారతీయ అంతరిక్ష స్టార్టప్ దిగంతర విజయవంతంగా ప్రయోగించింది. దీన్ని SpaceXకి చెందిన ట్రాన్స్‌పోర్టర్-12 రాకెట్ ద్వారా సన్ సింక్రనస్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టారు. దీన్ని భూ దిగువ కక్ష్యలో (LEO) 5 సెంటీమీటర్ల చిన్న రెసిడెంట్ స్పేస్ ఆబ్జెక్టులను (RSOలు) కచ్చితత్వంతో, రీవిజిట్ రేట్‌తో ట్రాక్ చేసేందుకు రూపొందించారు. అంతరిక్షంలో జరిగే కార్యకలాపాలను పర్యవేక్షించే తొలి మిషన్ ఇది.

nipuna
Every Wednesday Free Supplement
03.
12 ఫిబ్రవరి 2025
పేజీలు 8

# సదా తన్‌సీక్ సైనిక వ్యాయామం ఏ దేశాల మధ్య జరుగుతుంది?

**ఇయర్ రౌండప్ 2024 బిట్స్**

**1. కింది వాటిలో సరైనది?**
ఎ. ప్రపంచ వారసత్వ కమిటీ (వరల్డ్ హెరిటేజ్ కమిటీ-డబ్ల్యూహెచ్‌సీ) 46వ సమావేశాలు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగాయి
బి. మేఘాలయలోని అహోం రాజవంశీకులు నిర్మించిన సమాధులను జూలై 26న ఐక్యరాజ్యసమితి విద్య, విజ్ఞాన (పరిశోధన), సాంస్కృతిక సంస్థ (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ అండ్ సైంటిఫిక్ కల్చరల్ ఆర్గనైజేషన్-యునెస్కో) ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో చేర్చింది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**2. 19వ అలీనోద్యమ (నాన్ అలైన్‌మెంట్ మూవ్‌మెంట్-ఎన్ఏఎం) దేశాధినేతలు, ప్రభుత్వాధినేతల శిఖరాగ్ర సదస్సు 2024 ఏ నగరంలో జరిగింది?**
1) నైరోబీ 2) కంపాలా
3) అడిస్ అబాబా 4) కైరో

**3. ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు (గ్లోబల్ రైస్ సమ్మిట్)-2024 ఏ నగరంలో జరిగింది?**
1) ఢిల్లీ 2) హైదరాబాద్
3) ముంబై 4) కోల్‌కతా

**4. కింది వాటిలో సరైనవి?**
ఎ. బిమ్‌స్టెక్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం న్యూఢిల్లీలో జరిగింది
బి. బిమ్‌స్టెక్‌లో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్, నేపాల్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి
సి. బంగాళాఖాతం తీరాన ఉన్న దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలు సాంకేతిక, ఆర్థిక, వాణిజ్య, వ్యవసాయ, పర్యాటక రంగాల్లో పరస్పరం సహకరించుకోవడం దీని ప్రధానోద్దేశం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**5. కింది వాటిలో సరైనవి?**
ఎ. శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ఏటా ప్రదానం చేసే 'మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం 2024కు అందెశ్రీకి లభించింది
బి. తెలంగాణ సారస్వత పరిషత్తు ఏటా ప్రదానం చేసే డాక్టర్ సీ నారాయణ రెడ్డి సాహిత్య పురస్కారం-2024కు ప్రముఖ కవి డా. యాకూబ్ ఎంపికయ్యారు
సి. హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ చైర్మన్ డా. డీ నాగేశ్వర రెడ్డికి అమెరికాలోని విఖ్యాత జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ నుంచి కెప్టెన్స్ చైర్ పురస్కారం లభించింది



డి. యాదాద్రి జిల్లాకు చెందిన కళాకారుడు కర్నాటి ముకేశ్‌కు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ 'జాతీయ చేనేత పురస్కారం-2024' అందజేశారు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**6. కింది వాటిలో సరైనది?**
ఎ. నలిమెల భాస్కర్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు సాహితీ పురస్కారం-2024 అందజేసింది
బి. ఈ పురస్కారం కింద రూ. 1,01,111 నగదు అందజేశారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**7. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్-2024లో మూడు లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న నగరాల విభాగంలో తొలి మూడు స్థానాల్లో నిలిచి అవార్డులు పొందిన నగరాలేవి?**
1) విజయవాడ, నలగర్, రాయ్‌బరేలీ
2) నల్లగొండ, రాయ్‌బరేలీ, నలగర్
3) హైదరాబాద్, రాయ్‌బరేలీ, నలగర్
4) నల్లగొండ, విజయవాడ, రాయ్‌బరేలీ

**8. అవినీతి నిరోధక అంబుడ్స్‌మన్ లోక్‌పాల్ చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) జస్టిస్ రంజన్ గొగోయ్
2) జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖాన్విల్కర్
3) జస్టిస్ దీపక్ మిశ్రా
4) జస్టిస్ శరద్ బాబ్డే

**9. 16వ ఆర్థిక సంఘంలో సభ్యుల్లో ఎవరు ఉన్నారు?**
1) అజయ్ నారాయణ్ ఝా, అనీ జార్జ్ మాథ్యూ, నిరంజన్ రాజాధ్యక్ష, సౌమ్య కాంతి ఘోష్
2) అజయ్ నారాయణ్ ఝా, మన్మోహన్ సింగ్, నిరంజన్ రాజాధ్యక్ష, సౌమ్యకాంతి ఘోష్
3) అనీ జార్జ్ మాథ్యూ, అమర్ సింగ్, అజయ్ నారాయణ్ ఝా, సౌమ్యకాంతి ఘోష్
4) నిరంజన్ రాజాధ్యక్ష, సౌమ్యకాంతి ఘోష్, అమర్ సింగ్, అనీ జార్జ్ మాథ్యూ

**10. కింది వాటిలో సరైనవి?**
ఎ. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఆధ్వర్యంలో ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన అట్లాస్-5 రాకెట్ ద్వారా బోయింగ్ కంపెనీకి చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌకను 2024, జూన్ 5న నింగిలోకి పంపారు
బి. సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. 2006, 2012లో అంతరిక్షంలోకి వెళ్లారు. 2012లో ఆమె అంతరిక్షంలో ట్రయథ్లాన్ పూర్తి చేసిన తొలి మహిళగా రికార్డులకెక్కారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**11. తెలంగాణలో విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) జస్టిస్ రంజన్ గొగోయ్
2) జస్టిస్ దీపక్ మిశ్రా
3) జస్టిస్ మదన్ బీ లోకూర్
4) జస్టిస్ అజయ్ మాణిక్ రావ్ ఖాన్విల్కర్

**12. యూనియన్ పబ్లిక్ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?**
1) అరవింద్ సక్సేనా
2) ప్రీతి సూదన్
3) అజయ్ నారాయణ్ ఝా
4) అనూప్ చంద్ర పాండే

**13. కింది వాటిలో సరైనవి?**
ఎ. ఇస్రో చేపట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 వాహక నౌక ప్రయోగం విజయవంతమైంది
బి. శ్రీహరికోట షార్‌లోని ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 వాహక నౌక ద్వారా 2275 కిలోల బరువు కలిగిన ఇన్‌శాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు వియవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టారు
సి. జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 పొడవు 51.7 మీ., బరువు 420 టన్నులు
డి. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి భారీ మిషన్ల కోసం జీఎస్ఎల్‌వీని ఇస్రో వినియోగిస్తుంది
1) ఎ, బి 2) బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**14. 2025లో చేపట్టనున్న గగన్‌యాన్ ప్రయోగం ద్వారా ఇస్రో ఏం చేయాలని నిర్ణయించింది?**
1) నలుగురు వ్యోమగాములను మాత్రమే పంపాలని నిర్ణయించింది
2) రెండు అంతరిక్ష నౌకలను పంపించాలని నిర్ణయించింది
3) నలుగురు వ్యోమగాములతో పాటు 20 ఈగలను పంపాలని నిర్ణయించింది
4) వ్యోమగాములను పంపకూడదని నిర్ణయించింది

**15. కింది వాటిలో సరైనవి?**
ఎ. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ అంతరిక్షంలో మొట్టమొదటి ప్రైవేట్ స్పేస్ వాక్ నిర్వహించి రికార్డు సృష్టించింది
బి. స్పేస్ ఎక్స్ ఇంజినీర్ సారా గిల్లిస్ స్పేస్ నుంచి సూపర్ హిట్ హాలీవుడ్ మూవీ స్టార్ వార్స్ థీమ్ సాంగ్‌కు వయోలిన్ వాయించి రికార్డు సృష్టించారు
సి. అంతరిక్ష స్పేస్ ఎక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ వాక్ ప్రాజెక్ట్ పోలారిస్ డాన్ ఐదు రోజుల రోదసీ పర్యటన అనంతరం సెప్టెంబర్ 15న విజయవంతంగా భూమిని చేరుకుంది
డి. పొలారిస్ డాన్ అంతరిక్ష నౌక అమెరికాలోని ఫ్లోరిడాలోని డ్రై టార్టస్ బీచ్ సమీపంలో ఉన్న జలాల్లో సురక్షితంగా దిగింది
1) ఎ, బి 2) బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**16. కింది వాటిలో సరైనవి?**
ఎ. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక-2024లో భారత్ 180 దేశాల్లో 159వ స్థానంలో నిలిచింది
బి. ఈ సూచికలో డెన్మార్క్ అగ్రస్థానంలో ఉండగా, నార్వే, స్వీడన్ తరువాతి స్థానాల్లో ఉన్నాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**17. కింది వాటిలో సరైనవి?**
ఎ. ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సూచిక-2024లో భారత్ 40వ స్థానంలో ఉంది
బి. ఈ సూచిక పారామితుల ప్రకారం వ్యయాల పరంగా భారత్ 18, విమాన రవాణాలో 26, రోడ్డు-నౌకాశ్రయాల మౌలిక వసతుల్లో 25వ స్థానంలో నిలిచింది
సి. ఈ సూచికలో అమెరికా తొలి స్థానంలో నిలువగా తర్వాతి స్థానాల్లో స్పెయిన్, జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా నిలిచాయి
డి. ఈ సూచీని వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసింది
1) ఎ, బి 2) బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**18. కింది వాటిలో సరైనవి?**
ఎ. రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'మహాలక్ష్మి' పథకాన్ని 2023, డిసెంబర్ 9న శాసనసభ ప్రాంగణంలో సీఎం ప్రారంభించారు
బి. చేయూత పథకంలో భాగంగా రాష్ట్రంలోని పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యం పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతూ లోగో, పోస్టర్‌ను సీఎం ఆవిష్కరించారు
సి. ఉప్పల్ డిపో నుంచి లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వరకు టీఎస్ 09 జడ్ 0143 బస్సులో సీఎం మహిళా ప్రయాణికులతో కలిసి ప్రయాణించారు
డి. తొలి ఉచిత టికెట్‌ను బాక్సర్ నిఖత్ జరీన్ సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు
1) ఎ, బి 2) బి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**19. ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు భోగ్ (బ్లిస్‌ఫుల్ హైజీనిక్ ఆఫరింగ్ టు గాడ్) జాతీయ స్థాయి గుర్తింపు పత్రం ఏ ఆలయానికి లభించింది?**
1) యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి
2) బాసర సరస్వతి దేవి
3) హైదరాబాద్ కాళీమందిర్
4) వేములవాడ శివాలయం

**20. కింది వాటిలో సరైనవి?**
ఎ. అత్యధిక దుర్బలత్వం కలిగిన గిరిజన తెగలను మొదట్లో ధేబర్ కమిషన్ (1973) ప్రిమిటివ్ ట్రైబల్స్ గ్రూప్స్ అని పిలిచారు. 2006లో భారత ప్రభుత్వం వీరిని పీవీటీజీలుగా పిలిచింది
బి. మొట్టమొదటిసారి దేశంలో అత్యధిక దుర్బలత్వం కలిగిన గిరిజన తెగ (పీవీటీజీ) షోంపెన్ కు చెందిన 7 మంది సభ్యులు అండమాన్ నికోబార్ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కును ఉపయోగించుకున్నారు
సి. 2011 లెక్కల ప్రకారం షోంపెన్ తెగ జనాభా 229
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**21. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ (సీఏసీపీ) సిఫారసుల మేరకు 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఎన్ని రకాల పంటల కనీస మద్దతు ధర పెంపునకు కేంద్ర క్యాబినెట్ జూన్ 19న ఆమోదం తెలిపింది**
1) 14 2) 15
3) 16 4) 17

**22. కింది వాటిలో సరైనవి?**
ఎ. మంకీపాక్స్ (ఎంపాక్స్) అనేది స్మాల్ పాక్స్ కుటుంబానికి చెందిన వైరల్ వ్యాధి
బి. మంకీపాక్స్ (ఎంపాక్స్) 1970లో కాంగోలో తొలిసారి ఇది మనిషికి సోకినట్లు గుర్తించారు. ఈ వ్యాధి సోకిన జంతువుల లేదా మనుషుల నుంచి వ్యాప్తి చెందుతుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**23. కింది వాటిలో సరైనవి?**
ఎ. 18వ లోక్‌సభలో సభ్యుల బలాల్లో సంఖ్యాపరంగా బీజేపీ (240), కాంగ్రెస్ (99), సమాజ్‌వాదీ పార్టీ (37) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి
బి. 8వ లోక్‌సభలో 74 మంది (24 శాతం) మహిళా సభ్యులు ఉన్నారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**24. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?**
1) సెప్టెంబర్ 15 2) సెప్టెంబర్ 16
3) సెప్టెంబర్ 17 4) సెప్టెంబర్ 18

**25. సదా తన్‌సీక్ (Sada Tanseeq) సైనిక వ్యాయామం ఏ దేశాల మధ్య జరుగుతుంది?**
1) సౌదీ అరేబియా-భారతదేశం
2) సౌదీ అరేబియా-జోర్డాన్
3) సౌదీ అరేబియా-ఈజిప్ట్
4) సౌదీ అరేబియా-ఖతార్

**26. నాటోకు సంబంధించి సరైనవి?**
ఎ. స్వీడన్ అధికారికంగా నాటోలో 32వ సభ్యదేశంగా చేరింది
బి. నాటో ప్రధాన కార్యాలయం యూఎస్ఏలోని న్యూయార్క్‌లో ఉంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**27. అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య 2024లో ఎక్కడ జరిగింది?**
1) లుంబిని 2) నలంద
3) భూటాన్ 4) ఇండోనేషియా

**28. రొమ్ము, అండాశయ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు రూపొందించిన ఏఐ ప్లాట్‌ఫామ్ iOncologyని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1) ఎయిమ్స్, ఢిల్లీ
2) అపోలో క్యాన్సర్ సెంటర్, బెంగళూరు
3) నేషనల్ క్యాన్సర్ గ్రిడ్
4) ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ క్యాన్సర్ రీసెర్చ్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-2, | 4-3, | 5-2, |
| 6-1, | 7-2, | 8-2, | 9-1, | 10-3, |
| 11-3, | 12-2, | 13-4, | 14-3, | 15-4, |
| 16-1, | 17-3, | 18-3, | 19-1, | 20-4, |
| 21-1, | 22-3, | 23-1, | 24-3, | 25-1, |
| 26-1, | 27-2, | 28-1. | | |

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్

